జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం, మే 03, 2024 పేజీలు : 9

## టియూడబ్ల్యూజేహెచ్-143 ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్





2లో..

# నిష్పక్షపాతంగా ఎన్నికలు

- ఓటర్లను ప్రలోభ పెట్టకుండా నిఘా ఏర్పాటు చేయాలి
- మద్యం, నగదు పంపిణీ చేయకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలి
- పోలింగ్ కు ముందు 72 గంటలు హై అలెర్ట్ గా ఉండాలి
- ప్రజలు నిర్భయంగా ఓటు వేసేలా చూడాలి
- ఓటింగ్ శాతం పెరిగేలా కృషి చేయాలి.
- పోలింగ్ స్టేషన్లల్లో అన్ని వసతులు కల్పించాలి
- సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్
- ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

కరీంనగర్, మే 2, (ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికలు నిష్పాక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ ఆదేశించారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలోని ఈసీఐ కార్యాలయం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల ఏర్పాట్లు, నగదు, సామాగ్రి పంపిణీ అడ్డుకట్టతో పాటు పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ అభిషేక్ మోహంతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా, పోలీస్ పరిశీలకులు, ఐపీఎస్ అధికారి మనీష్ చౌదరీ, వ్యయ పరిశీలకులు అశ్వినీ కుమార్ పాండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితేష్ వ్యాస్ మాట్లాడుతూ పోలింగ్ ముందు 72 గంటలపాటు అధికారులంతా హై అలెర్ట్ గా ఉండాలని సూచించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం తరలించినా, పంపిణీ చేసినా ఎక్కడికక్కడ అడ్డుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ఎవరూ ఉల్లంఘించిన కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా వాతావరణం కల్పించాలని పేర్కొన్నారు. ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని, పోలింగ్ స్టేషన్లల్లో తాగునీటి సౌకర్యం, నీడ వసతి, విశ్రాంతి గదులు ఏర్పాటు చేసి మిగతా 2లో..





## అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ పూర్తి చేయాలి

- నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ.
- సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్
- వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలి
- పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలి
- డబ్బు, మధ్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు
- సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలి
- లోక్ సభ ఎన్నికల పోలింగ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్

2లో..



## పోలింగ్ సమయాల్లో వచ్చిన మార్పుపై విస్తృతంగా ప్రచారం కల్పించాలి

- పారదర్శకంగా లోక్ సభ ఎన్నికల నిర్వహణకు చర్యలు
- సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్
- అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి
- 100 శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలి
- పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక వసతుల కల్పించాలి
- డబ్బు,మధ్యం పంపిణీ జర్గకుండా పక్కా నిఘా ఏర్పాటు
- సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలి
- సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్

9లో..

# మనమే నెంబర్ వన్

- 1వ నెంబర్ బటన్ నొక్కి ఓటేయండి
- కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో మీకు తెలుసా?
- కార్యకర్తలకే తెలియని వ్యక్తికి ఓటేసి లాభమేంది?
- ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ కన్పించిన బీఆర్ఎస్ అభ్యర్థి
- వాళ్లిద్దరూ రావులు... ఓట్లేస్తే మీకు ఏమీ రావు
- ముగ్గురు అభ్యర్థులను బేరీజు వేయండి
- మీకోసం పోరాడే వాళ్లకు ఓటేయండి
- మంచిర్యాల చౌరస్తా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో బండి సంజయ్ వ్యాఖ్యలు

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: "ఈ ఎన్నికల్లో మనమే నెంబర్ వన్. బ్యాలెట్ పేపర్ లో కూడా 1వ స్థానం మనదే. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ఎండలను లెక్క చేయకుండా ప్రతి ఒక్కరూ, ఊరూవాడా కదిలి వచ్చి బ్యాలెట్ పేపర్ లోని 1వ నెంబర్ పక్కనున్న పువ్వు గుర్తుపై బటన్ నొక్కి ఓటేసి బంపర్ మెజారిటీతో గెలిపించండి"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల చరిత్రను బేరీజు వేసి మీకు ఎవరు మేలు చేస్తారో ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తనదైన శైలిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులపై సెటైర్లు వేశారు. "కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి రాజేందర్ రావు... బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ రావు. రాజేందర్ రావు ఎవరో కాంగ్రెస్ కార్యకర్తలకే తెలవదు. నాన్ లోకల్ వినోద్ రావు ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ ప్రజలకు కన్పించరు. ఈ ఇద్దరు రావులకు పొరపాటున ఓటేస్తే.... మీకు ఏమీ రావు....రావు"అని అన్నారు. దేశమంతా నరేంద్రమోదీ గాలి వీస్తుంటే అక్కసుతో సాక్షాత్తు ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తే రిజర్వేషన్లపై పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తూ మిగతా 9లో..





## టియూడబ్ల్యూజే హెచ్-143 ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



వేములవాడ, మే 2, (ప్రజా జ్యోతి): టియూడబ్ల్యూజే హెచ్ 143 వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ లయాక్ పాషా అధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్య నేతృత్వంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులుగా తాహర్ పాషా,గుమ్మడి శ్రీనివాస్, సయ్యద్ లాయక్ పాషా, సయ్యద్ రసూల్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ అలీ, కొత్వాల్ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా జితేందర్ రావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా మారుపాక శ్రీహరి, క్యాషియర్ గా నేరెళ్ల కమలాకర్, జాయింట్ సెక్రటరీగా కృష్ణారెడ్డి,సంటి రాజేందర్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా విష్ణు,బోనాల రవి, ప్రచార కార్యదర్శిగా రియాజ్, అనిల్,కార్యవర్గ సభ్యులుగా జిల్లా రమేష్, రజనీకాంత్, పరశురాం, సంతోష్, రవి, ప్రవీణ్, శ్రీనివాస్,గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ నియమానికి సహకరించి తమకు భాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రఫిక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్యలకు సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేస్తామని పేర్కొన్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..


మందులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో యువత ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల్లో ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

**పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాం..**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఎన్నికకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. పార్లమెంట్ పరిధిలో దాదాపు 8 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. దాదాపు కోటిన్నర మద్యాన్ని పట్టుకున్నామని వివరించారు. 28 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, ఈ మేరకు రెండేసి బ్యాలెట్ యూనిట్లు అవసరం పడుతున్నాయని తెలిపారు. అదనంగా ఈవీఎం లతోపాటు బ్యాలెట్ యూనిట్స్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. అన్ని విధాలుగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు.

**ఎలాంటి లోటు రాకుండా చూస్తున్నాం..**
**ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా**

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా స్పష్టం చేశారు. ఎక్కడ ఎలాంటి లోటు రాకుండా చూస్తున్నామని వివరించారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్లల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అవసరమైన ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్స్ ను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.






**పటిష్టమైన భద్రత కల్పిస్తున్నాం**
**పోలీస్ పరిశీలకులు, ఐపీఎస్ మనీష్ చౌదరి**

ఎన్నికలకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పోలీస్ పరిశీలకులు ఐపీఎస్ అధికారి మనీష్ చౌదరీ తెలిపారు. నగదు, మధ్యం ఇతర సామాగ్రి తరలించకుండా పోలీస్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారని వివరించారు. ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేస్తున్నామని తెలిపారు. కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ల పరిధిలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల ఏర్పాట్లు ప్రత్యేక ప్రణాళికతో చేపడుతున్నామని వివరించారు.

**కఠినంగా వ్యవహరిస్తున్నాం..**
**సీపీ అభిషేక్ మోహంతి**

కోడ్ ఉల్లంఘన జరగకుండా పోలీస్ శాఖ తరపున కఠినంగా వ్యవహరిస్తున్నామని కరీంనగర్ సీపీ అభిషేక్ మోహంతి స్పష్టం చేశారు. ఈ మేరకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపడుతున్నామని వివరించారు. పార్లమెంట్ పరిధిలో కోడ్ ఉల్లంఘన పై నాలుగు కేసులు పెట్టామని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**ప్రత్యేక దృష్టి సారించాం**
**వ్యయ పరిశీలకులు అశ్వినీ కుమార్ పాండే**

పార్లమెంటు అభ్యర్థుల ఎన్నికల వ్యయంపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి పెడుతున్నామని ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్వినీ కుమార్ పాండే పేర్కొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వే లైన్స్ టీమ్స్ ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నగదు తరలించకుండా గట్టి నిఘాతో ముందుకు సాగుతున్నామని వివరించారు. సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి రామానుజ చార్య, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ పూర్తి చేయాలి

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -02: లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ శ్రీనివాస్, పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ,పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవిఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే వంద శాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, ఇతర వసతులు కల్పించాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు.




పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ తేది దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ఠ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విశిష్ట ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణ పట్ల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న, చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 55 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలోపారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ,పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో దాదాపు 200 పైగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు కల్పన పూర్తయిందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు రోడ్డు వ్యవస్థ బాగా ఉందని అన్నారు. ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ ప్రతిరోజు పర్యవేక్షిస్తున్నామని, ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పులు చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈవిఎం యంత్రాల రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ రెండు రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డి.సి.పి. ఎం. చేతన, డి.టి. ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు

ఇల్లంతకుంట మే 2 ( ప్రజా జ్యోతి)మే 5వ తేది నుండి 31 తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా యువజన , క్రీడల శాఖ సౌజన్యంతో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలో బాల,బాలికలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా ఉదయం వ్యవసాయ మార్కెట్ ప్రక్కన మైదానంలో, సాయంత్రం ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో కబడ్డి, వాలీబాల్, క్రికెట్, అథ్లెటిక్స్ ఆటలలో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. బాల ,బాలికలు అందరూ ఇట్టి ఉచిత శిక్షణ శిభిరాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు యం.రాజు9440445922:నర్రా శ్రీనివాస్9441170270 సానబాబు9440350422 శివరామ్9885796519: శ్రీనివాస్ 9966374646:అరవింద్9505086878

### పదవ తరగతి పరీక్షల్లో 10/10 మార్కులు సాధించిన నలుగురు బాలికలకు ఘనంగా సన్మానించిన సేవా భారతి సభ్యులు




మెట్ పల్లి ప్రతినిధి మే 02 ( ప్రజా జ్యోతి ) : పదవ తరగతి పరీక్షల్లో 10/10 మార్కులు సాధించిన ప్రభుత్వ గురుకులల్లో చదువుతున్న మెట్ పల్లి మండలం వేంపేట గ్రామంలో గురువారం ఏలేటి హర్షిని, నామవాదు నేహా, సుమయ, మారు హవీలా అను ఈ నలుగురు బాలికలను సేవా భారతి ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి అధ్యక్షులు గాజంగిరాజమల్లయ్య, గాజంగి జయకృష్ణ, ఏలేటి ముత్యయ్య రెడ్డి, ఎండి కరీం, ఏలేటితిరుపతిరెడ్డిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు
## ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

మెట్ పల్లి ప్రతినిధి మే 02 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో గురువారం మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య సిబ్బందికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బందికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది ముఖ్యంగా కాలువలు తీసేటప్పుడు ఎండలో కాకుండా నీడలో ఉండి తీయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# నల్లచట్టాలుతో ఇబ్బంది బిజెపి ఏమొఖం తో ఓట్లు అడుగుతారు

**జమ్మికుంట కి మోడల్ స్కూల్, తిరుపతి రైలు తెచ్చిన బ్రిడ్జి పూర్తి చేసి, అధునాతన రైల్వే స్టేషన్ ఏర్పాటు ఆగస్టు15లోపు 2లక్షల రుణమాఫీ చేస్తాం ఎంపీ అభ్యర్థి గెలిస్తే ప్రణవ్ గెలిచినట్టే మంత్రి పొన్నం ప్రభాకర్**





జమ్మికుంట, మే2( ప్రజా జ్యోతి): దేశంలో నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల నడ్డి విరిసిందని ఇప్పుడు ఏ ముఖంతో వచ్చి బిజెపి ఓట్లు అడుగుతుందని మంత్రి ఉన్న ప్రభాకర్ అన్నారు..హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేం1దర్ రావు గెలుపు లక్ష్యం గా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న పొన్నం మాట్లాడుతూ మే 13 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు కి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు..మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ లో గెలవకున్న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చారు.. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీ లు ఇచ్చామని వాటిని అమలు చేస్తున్నాం అన్నారు..బిజెపి అధికారంలోకి రాక ముందే బీజేపీ నల్లధనం తెచ్చి ప్రతి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నారు..వచ్చాయా..? ఆలోచించి బిజెపి కి ఓటు వేయాలని అన్నారు..సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు..రైతులకు పెన్షన్ ఇస్తామన్నారు..తెలంగాణ విభజన హామీలు అమలు చేయలేదు..నల్ల చట్టాలు తెచ్చి ఇబ్బందులు పెట్టారు .ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని హెద్దేవా చేశారు.బండి సంజయ్ నియోజకవర్గంలో తిరగక.. ఎక్కడ అభివృద్ధి చేయక అక్షింతలు పంచి రాముడి ఫోటో పెట్టి ఓట్లు అడుగుతున్నారు..10 ఏళ్లు బీజేపీ అధికారంలో ఉండి ఈ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ 5 ఏళ్లు ఉండి ఎం చేశారు..తను ఎంపిగా ఉన్నప్పుడు జమ్మికుంట మండలానికి మోడల్ స్కూల్ తెచ్చిన, కస్తూర్బా పాఠశాల ఇచ్చిన ,అధునాతన రైల్వే స్టేషన్ తెచ్చిన ,ఫైర్ స్టేషన్ తెచ్చిన , బోర్లు వేశా.. తిరుపతి రైలు తెచ్చిన అన్నారు. బ్రిడ్జి పూర్తిచేసిన.. పని చేయడానికి దైర్యం ఉండాలి. బండి సంజయ్ వాళ్ల నాన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో టీచర్ అంట ఇంటర్వ్యూలో చెప్తున్నాడని గుర్తు చేశారు. రాజేందర్ రావు చదువుకున్న వ్యక్తి.. ఆలోచన ఉంది..దానికి తోడు మేమున్నాం అని ఆయన భరోసా ఇచ్చారు..7 నియోజకవర్గాల్లో నలుగురం ఎమ్మెల్యేలము ఎంపి గెలిస్తే మీ సమస్యలు పరిష్కరిస్తాము..2004-14 మధ్య ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశాం..బిఆర్ఎస్ లాగా డబుల్ బెడ్రూమ్, దళిత బంధ్ 3 ఎకరాలు ఇస్తా అని మోసం చేయలేదు అన్నారు..ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం అందిస్తున్నాం..500 కి గ్యాస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..ఎన్నికలు కాగానే రేషన్ కార్డులు ఇస్తామని,నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నామని,ఇందిరమ్మ ఇళ్ల పేరు మీద 5 లక్షలు ఇస్తున్నామని అన్నారు...ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు..బిఆర్ఎస్ బీజేపీ లకు ఓటు వేసి వృధా చేసుకోవద్దు.. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పేపర్ -1 లో ఫెయిల్ అయ్యాడని, ప్రణవ్ ఓడిపోయాడు , పేపర్ - 2 ప్రణవ్ నీ గెలిపించాలని,ఎంపీ అభ్యర్థి రాజేందర్ ని గెలిపిస్తే ప్రణవ్ గెలిచినట్టే అన్నారు..రాజ్యాంగం మార్పి ఎస్సి, ఎస్టీ,బీసీల రిజర్వేషన్లు తీసేసి అంబేద్కర్ విగ్రహాల తీసేసా కుట్ర జరుగుతోందని మండిపడ్డారు.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు గారిని గెలిపించండి అని అన్నారు.

# లింగాపూర్‌లో బిజెపి ఇంటింటికి ప్రచారం

**జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి**



శంకరపట్నం, ప్రజా జ్యోతి: మండల పరిధిలో నీ బిజెపి కార్యకర్తలులింగాపూర్ గ్రామంలో గురువారం ప్రచారం ముఖ్య అతిథిగా బిజెపి జిల్లాప్రధానకార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధిహామీ కార్మికులకు నరేంద్ర మోడీ చేసినటువంటి సంక్షేమ పథకాలు ఇంటింటికీ ఉచితబియ్యం ఇంటింటికీ మరుగుదొడ్లు కరోనా సమయంలో అందరికి ఉచిత వ్యాక్సిన్ వైకుంఠ దామలు నర్సరీ డంపింగ్ యార్డు ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచుతూ గ్రామాల్లో సీసీ రోడ్డు గ్రామాల అభివృంది కి నరేంద్ర మోడీ సహకరించారు మన కరీం నగర్ పార్లమెంటు సభ్యులు బండిసంజయ్ కుమార్ మళ్ళీ రొండొ సారి కరీం నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా అధిక మెజార్టీ గెలిపించాలని కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యాల్ని మాట్లాడుతు భారత ప్రధానిగా నరేంద్ర మోడీ కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా బండి సంజయ్ కుమార్ గెలిపించుటకు భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయాలని లింగాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను ఓటు వేయాలని కోరారు. ఇందులో భాగంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఎంపిగా బండి సంజయ్ గారు చేసిన అభివృద్ధి మరియు స్వచ్ఛంద కార్యక్రమాలపై వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య ఎంపిటీసీ అంతం లత బీజేపీ ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జి గౌరవేని శ్రీనివాస్ కిసాన్ మోర్చ మండల ఉపాధ్యక్షులునాగండ్ల ఐలయ్యదళిత మూర్చ మండల ప్రధాన కార్యదర్శి రంజిత్ పచిమాట్ల శ్రీనివాస్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు సుధ గొని శ్రీనివాస గౌడ్ వార్డు సభ్యులు ఎలావేని రవి సీనియర్ నాయకులు అంతం రాజిరెడ్డి బూత్ అధ్యక్షులు పచ్చిమాట్ల అనీల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతి

**మండల పరిషత్ అధికారుల నిర్లక్ష్యం మొక్కల సంరక్షణ గాలికి అగ్నికి ఆహుతి నిన్న పోసానిపేట నేడు దుంపేట అగ్నికి ఆహుతి అవుతున్నా అధికారుల చర్యలు కరువు**



కథలాపూర్, మే 2(ప్రజాజ్యోతి): గత ప్రభుత్వం హరిత హారం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి విడతల వారీగా అమలు చేస్తూ తీరొక్క మొక్కలు నాటింది. ప్రతీ గ్రామపంచాయతీకి లక్షలాది రూపాయలు ఖర్చుచేసి రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. మండలంలోని దుంపేట నుండి కథలాపూర్ కి వెళ్లే మార్గంలో రోడ్డుకిరువైపులా మొక్కలు నాటారు. వాటి చుట్టూ చదును చేయించి మొక్కలు ఎప్పటికప్పుడు నీటిని అందిస్తూ పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సివుంది. అయితే రోడ్డుపక్కనే ఉన్న పంట పొలాలను చదును చేసుకునే రైతులు పిచ్చి మొక్కలతో పాటు హరితహారం మొక్కలకు నిప్పుపెట్టేస్తున్నారు. ప్రతీ ఏడాది ఇదే తంతు కొనసాగుతోంది. అయితే వరుస సంఘటనలు చోటు చేసుకుంటున్న అధికారులు వృక్ష సంరక్షణపై చర్యలు తీసుకోకపోవడం కోసమెరుపు. ఉన్నతాధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో హరితహారం అభాసుపాలవుతున్న తీరు గ్రామీణ ప్రజలను విస్మయానికి గురి చేస్తోంది. సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించకపోవడం, వాటి నిర్వహణ పట్టించుకోవడంతో లక్షలాది రూపాయలు ఖర్చుచేసి నాటిన మొక్కలు వృధా అవుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కరువైందని, మొక్కలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అంటున్నారు.



## ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నాం

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల,మే 02,(ప్రజాజ్యోతి):సాధారణ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీకీ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు మద్దతుగా మండలంలోని తుర్కాశినగర్,నమిలికొండ,శ్రీరాములపల్లి,తిప్పాయిపల్లి,నల్లగొండ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించే బాధ్యత కాంగ్రెస్ పై ఉందని,అధికారం వచ్చిన 3 నెలల్లోనే తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్నామన్నారు.రాబోయే ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు.సందర్భంగా వివిధ పార్టీ నుండి వచ్చిన నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్,ఎంపీపీ మేనేని స్వర్ణలత,మాజీ డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవంపల్లి సమక్షంలో పలు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ లో100 మంది చేరిక



గన్నేరువరం మే 2 ( ప్రజా జ్యోతి) : గన్నేరువరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు వందమంది ఇతర పార్టీల నుండి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో లో చేరారు. గురువారం గన్నేరువరం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వైఎస్ ఆర్ తెలంగాణ పార్టీ మానకొండూరు ఇన్చార్జి సంపతి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు వందమంది మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ , బిజెపి రెండు తోడు దొంగలేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమ్మరి సంపత్, టిఆర్ఎస్ రైతు సమన్వయ కమిటీ బోడ మాధవ రెడ్డి, మానవాడ జోషి, కుమ్మరి మల్లయ్య, కుమ్మరి భూమయ్య, కుమ్మరి శంకర్, సంపతి, మహేందర్, సంపతి, లక్ష్మణ్, కుమ్మరి, రమేష్, బోడ శ్రీనివాస్ రెడ్డి, బోడ రాజిరెడ్డి, సంపతి, రాములు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో ప్రణవ్ నయా జోష్

**రోజు రోజు పెరుగుతున్న చెరికలు**
**ఖాళీ అవుతున్న బిఆర్ఎస్,బిజెపి పార్టీలు**
**కాంగ్రెస్ ప్రచారంలో మార్క్ చూపిస్తున్న ప్రణవ్**
**కార్యకర్తలలో జోష్ పెంచుతున్న యువనేత**
**నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**





జమ్మికుంట, మే2( ప్రజా జ్యోతి): మండుటెండలు దంచి కొడుతున్న సమయంలోనే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావు గెలుపే లక్ష్యం గా అదే మండుటెండల్లో ఎండకు తగ్గట్టుగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ తన స్పీచ్ తో సభకు వచ్చిన ప్రజలను ఉత్సాహ పరుస్తున్నారు..గత ప్రభుత్వం చేసిన వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపే తమ ప్రభుత్వం ఏం చేసిందో,చేసిన ఆరు గ్యారెంటిలను ప్రజలకు వివరించి చెప్తున్నారు.ప్రణవ్ కి యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉండడం దానికి తగ్గట్టుగా అందరినీ కలుపుకొనిపోయే ప్రణవ్ ఈ సారి హుజురాబాద్ నుంచి కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఎక్కువ మెజారిటీ వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు...తన మాటలతో ప్రచారాన్ని మరింత వేడెక్కించారు.గురువారం వీణవంక,నాగంపేట ఇల్లందకుంట ప్రచారంలో ప్రణవ్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరిగే ఎన్నికలని,బిజెపి పార్టీ తనకు నచ్చని వారిని ఈ.డి,సిబిఐ పేరుతో బెదిరింపులకు గురి చేస్తున్నారని,రైతులకు రుణమాఫీ చేయలేని బిజెపి పార్టీ,బడా బాబులకు మాత్రం లోన్ మాఫీలు చేస్తుంది అని య్యబట్టారు.మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేసి తామంటే ఏమిటో చెప్పామని అన్నారు.ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని సీఎంగా సవాల్ చేసిన దమ్మున్న లీడర్ రేవంత్ రెడ్డి అని అన్నారు.టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చిన కేసీఆర్ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులే కరువైన స్థితిలో ఉన్నారని అన్నారు.సెంటిమెంట్ రాజకీయాలు మరల నియోజక వర్గంలో పనిచేయవు అని అన్నారు.బిఆర్ఎస్,బిజెపి రెండు పార్టీలు దొందు దొందే అని వాటికి ఓటు వేస్తే ఏం ప్రయోజనం ఉండదని అన్నారు.ఈసారి హుజురాబాద్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మెజారిటీ తీసుకువచ్చి ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.

# రాణి రుద్రమదేవి తనపై చేసిన ఆరోపణలు అవాస్తవం

**టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి రోహిత్ రావు**



కరీంనగర్, మే 2, (ప్రజాజ్యోతి): బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి కరీంనగర్ లో బుధవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై పలు ఆరోపణలు చేయడంపై టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి రోహిత్ రావు మండిపడ్డారు. టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనిణి రోహిత్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ లోని స్థానిక మైత్రి హోటల్లో గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో మొదట నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పీసీసీ కార్యదర్శులు వైద్యుల అంజన్ కుమార్ మరియు రహమాత్ హుస్సేన్, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, బీసీ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ ఆకారపు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ముక్త కంఠంతో పొన్నం ప్రభాకర్ పై రాణి రుద్రమదేవి చేసిన నిరధారణ ఆరోపణలు వెంటనే ఉపసంహరించుకోవడంతో పాటు క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు. లేని పక్ష్యంలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తర్వాత టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ రాణి రుద్రమదేవి నిజానిజాలను పూర్తిగా తెలుసుకొని ఆరోపణలు చేయాలని, మచ్చలేని మహా నాయకుడు పొన్నం ప్రభాకర్ అని, కొత్త కారులో చెక్కర్లు కొడుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ఒక రాష్ట్రానికి మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ పై ఇటువంటి వ్యాఖ్యలు చేసిన రాణి రుద్రమదేవి గారి అజ్ఞానాన్ని చూస్తే హస్యస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. తాను చెప్పిన టొయోట వెల్ఫేర్ అనే కారు నెంబర్ ప్లేట్ చెప్పమని అదే విధంగా ఎక్కడ పార్క్ చేసి ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మంత్రిపై చేసిన ఇతర ఆరోపణలు అన్నింటికి తగిన ఆధారాలను చూపించాలని కోరారు. ఇలాంటి వ్యాఖ్యల్ని వెనక నుండి చెప్పిస్తున్న బండి సంజయ్ కి రోహిత్ రావు సూటిగా ఒక ప్రశ్న విసిరారు. కరీంనగర్ కి ఒక ఎంపీగా మీరు ఏమి అభివృద్ధి చేశారో చూపించండి అని, ఇదే విషయమై కరీంనగర్ లోని కమాన్ చౌరస్తా లో గాని, ఇందిరా చౌక్ లో గాని, డ్యామ్ కట్టపై గాని, తీగల వంతెన పై గాని లేదా మీకు ఎంతగానో ఇష్టమేన మహాశక్తి ఆలయానికి వచ్చి పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధిని చూపించడానికి సిద్ధంగా ఉన్నామని సవాలు విసిరారు. ఇదే బండి సంజయ్ గారు నిర్వహించిన ప్రజా సంగ్రామ యాత్రలో ఎంతోమందికి పలు నియోజకవర్గాలకు చెందిన వారికి టికెట్లు ఇస్తామని హామీ ఇచ్చి వందల కోట్లు దండుకొని నమ్మకద్రోహం చేసిన మాట వాస్తవం కదా అన్నారు. ఇలా సేకరించిన పాదయాత్ర నిధులతో పాదయాత్ర నిర్వహించడమే కాకుండ దొంగ లెక్కలు చూపించి బిజెపి అధిష్టానం నుండి డబ్బులు సేకరించింది నిజం కదా అని తీవ్రమైన ఆరోపణలు చేశారు. అదే విధంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ నివాసి ఐన సిరిసిల్ల నియోజకవర్గపు బిజెపి అభ్యర్థి రాణి రుద్రమదేవికి సిరిసిల్లకి ఉన్న సంబంధం ఏంటని, అత్యధిక సామజిక వర్గమైన పద్మశాలి కులస్తుడైన లగిశెట్టి శ్రీనివాస్ కి టికెట్ ఇవ్వకపోవడం వెనక ఏం ఆంతర్యం ఉన్నదో అని ప్రశ్నించారు. కేవలం కేటీఆర్ని సునయసంగా గెలిపించాలానే ఉద్దేశంతోనే ఒక డమ్మీ అభ్యర్థిగా రాణి రుద్రమదేవి బరి లో దింపిన మాట వాస్తవం కదా అని ప్రశ్నించారు. బండి సంజయ్ గారికి రాణి రుద్రమదేవి పై ఎందుకంత ప్రేమో వారికే తెలియాలని వాక్యానించారు. తనపై రుద్రమదేవి చేసిన ఆరోపణకు దీటుగా తనకింతగానో ఇష్టమైన శ్రీ మల్లికార్జున స్వామి చిత్రపటంపై ప్రమాణం చేసి మీడియా మిత్రుల సమక్షంలో పొన్నం ప్రభాకర్ పై, తనపై రాణి రుద్రమదేవి చేసిన ఆరోపణలు అవాస్తవమని తెలిపారు. ఇదే సందర్భంగా బండి సంజయ్ నిజంగానే మగాడైతే, నిక్కసేన హిందువే అయితే రామ భక్తునివే ఐతే బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఏలాంటి అవినీతికి పాల్పడలేదని దైవ సాక్షిగా ప్రమాణం చేయడానికి సిద్ధమా అని డిమాండ్ చేసారు. ఈ మీడియా సమావేశంలో రోహిత్ రావు గారితో పాటు సుడా చైర్మన్ మరియు నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, పిసిసి నాయకులు రహమాత్ హుస్సేన్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొబ్బిలి విక్టర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పూరం రాజేశం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోతు శ్రవణ్ నాయక్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అనిల్, కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, కొత్తపెల్లి పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రూరల్ మండల అధ్యక్షులు కామిరెడ్డి రామిరెడ్డి, కొత్తపెల్లి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, జేరిపోతుల వాసు, భూక్యా ప్రేమ్ నాయక్, మహమ్మద్ అమీర్, బుర్ర హరీష్ గౌడ్, కాశిపాక రాకేష్, వద్దేపల్లి విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# గడపగడపకు మోడీ అభివృద్ధి పథకాల ప్రచారం

మెట్ పల్లి ప్రతినిధి మే 2 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో గురువారం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో గడపగడపకు మోడీ అభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. బూతు నెంబర్ 217 లో బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్, బూత్ అధ్యక్షులు బొడ్ల ఆనంద్ ల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. బిజెపిని గెలిపించాలని కేంద్రంలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. జరగబోయే ఎన్నికలలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని కేంద్రంలో బలపరచాలని కోరడం జరిగింది.ఈకార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ బోడ్ల లత, లక్ష్మి,అనురాధ, చిన్నక్క, రాధా, విజయ, రమ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గెలుపుకు బుడగ జంగాల ఏక గ్రీవ తీర్మానం

**పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు**

జమ్మికుంట,మే2( ప్రజా జ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం ఏకంగా ఏకగ్రీవ తీర్మానం చేశారు..హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలం వావిలాల గ్రామానికి చెందిన బుడగ జంగాల కుల సంఘం కుటుంబాల సభ్యులు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ఓటు వేస్తామని అందరి సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కుటుంబ పెద్దలు సంతకాలు చేశారు. తీర్మాన ప్రత్రాన్ని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మాజీ మండల అధ్యక్షుడు పుల్లూరి సదానందం కి అందజేశారు. బుడగ జంగాల అధ్యక్షుడు వానరాశి జాన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలకు ఎంతో మేలు చేసిందని, ఈ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచేలా ప్రజలందరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

## మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినికి సన్మానం



వేములవాడ, మే 2, (ప్రజాజ్యోతి): కరీంనగర్ కు చెందిన కొలిపాక గీత-జయశంకర్ ప్రసాద్ దంపతుల కూతురు కొలిపాక సహన 759 ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని సహనను శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో ఎంతో కష్టపడి చదివితే గాని ఇంత మంచి ర్యాంకు సాధించడం సాధ్యంకాదని, మగపిల్లలతో పాటు సమానంగా పోటీపడి ర్యాంకులు సాధించడం విశేషం అని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండి ఈ పోటీ ప్రపంచంలో ఇంకా ఎన్నో ఉన్నత ర్యాంకులు సాధించాలని, ప్రతీ విద్యార్థినీ విద్యార్థులు విలువైన సమయాన్ని వృదా చేయకుండా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహన కుటుంబ సభ్యులతో పాటు ట్రస్ట్ సభ్యులు వున్నారు.

# అదనంగా బ్యాలెట్ యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు

**సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి**
**నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు బీయూల అలాట్మెంట్**
**కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, మే 2, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి 28 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో అదనంగా అవసరమవుతున్న బ్యాలెట్ యూనిట్స్ ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు బీయూల సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి పలువురు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో అదనంగా బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గత ఎన్నికల్లో హుజురాబాద్ లో వాడిన 610 బ్యాలెట్ యూనిట్స్ ను తెప్పించామని చెప్పారు. కరీంనగర్లో 389 బ్యాలెట్ యూనిట్స్ అందుబాటులో ఉన్నాయని, మరో 700 యూనిట్లు హైదరాబాద్ నుంచి వచ్చాయని పేర్కొన్నారు. ఈ మేరకు వీటన్నింటిని కలుపుకొని ఫస్ట్ టైం సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నాలుగు నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్స్ ను పకడ్బందీగా అలాట్మెంట్ చేశామని వివరించారు. కరీంనగర్ నియోజకవర్గానికి 497, చొప్పదండికి 412, మానకొండూర్ కు 399, హుజురాబాద్ నియోజకవర్గానికి 385 బ్యాలెట్ యూనిట్స్ కేటాయించామని పేర్కొన్నారు. పక్కాగా ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ కే మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మడుపు మోహన్, బీఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, ఎంఐఎం, టిడిపి, సిపిఎం నాయకులు బర్కత్ అలీ, కళ్యాడపు ఆగయ్య, మిల్కూరి వాసుదేవ రెడ్డి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ధర్మానికి అధర్మానికి మధ్య జరిగే ఎన్నికలు

**రాహుల్ గాంధీ ని ప్రధాని నీ చేసే ఎన్నికలు**
**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్**
**ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ని చూపిస్తా**
**ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు..**



జమ్మికుంట, మే2( ప్రజా జ్యోతి): పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మండల కేంద్రంలో, జమ్మికుంట మండలంలోని నాగంపేట, ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ 13వ తేదిన జరిగే ఎన్నికలు మన భవిష్యత్ ను నిర్ణయిస్తాయని అన్నారు..10 సంవత్సరాల్లో బీజేపీ మోసం చేసిందని అన్నారు..2 కోట్ల ఉద్యోగాలు ,నల్ల ధనం తెచ్చి 15 లక్షలు ఖాతాలు వేస్తామన్నారు ఒక్కరి వేసిన దాఖలు లేవన్నారు..రోజు రోజు ధరలు ఆకాశాన్ని అంటాయని పెట్రోల్,డీజిల్ గ్యాస్ ధరలు పెరిగాయని అన్నారు.. బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ఐదు సంవత్సరాలలో కరీంనగర్ కి రూపాయి తీసుకువచ్చి పనిచేసింది లేదని కేవలం అభివృద్ధి జరిగిందంటే పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్న హయాంలోనే జరిగిందని ఆయన గుర్తు చేశారు... కరీంనగర్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తనని అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు

**ధర్మానికి అధర్మానికి మధ్య జరిగే ఎన్నికలు**

మే 13వ తేదీన జరగబోయే ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య ఎన్నికలని న్యాయానికి అన్యాయానికి మధ్య జరిగే ఎన్నికలని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.. బిజెపి ప్రభుత్వం తన అధికారంతో ఈడి, సీబీఐ, ఐటి లతో దేశంలో ఎవరు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వారిపై దాడులు నిర్వహించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు...రైతు రుణమాఫీ చేయలేదు కానీ..బ్యాంకులను దోపిడీ చేసే కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లు మాఫీ చేశారని అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు చూస్తే ఉపాధి హామీ పథకం,ఆహార భద్రతా చట్టం,ఆరోగ్య శ్రీ ,108,104,ఫీజు రీయింబర్స్మెంట్ లాంటి పథకాలతో పేదలకు అండగా ఉంటుందని అప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు బిజెపి ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు.సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చిందని,తెలంగాణ లో అధికారంలోకి వస్తె ఇచ్చిన మాట ప్రకారం గ్యారంటీ స్కీమ్స్ అమలు చేస్తున్నాం అని ఆయన అన్నారు..ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసామని,500 కి గ్యాస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేశామన్నారు..ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రుణమాఫీ చేయకపోతే రాజీనామా కి సిద్ధం అన్నారు..బండి సంజయ్ 5 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి హుజురాబాద్ నియోజకవర్గానికి జమ్మికుంట మండలానికి ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారని అన్నారు..రాముని అక్షింతలు వచ్చాయా..రాముడు ఫోటో వచ్చిందా అని అడుగుతున్నారు తప్ప భద్రాద్రి తరువాత ఇల్లందకుంట రామాలయం కి అంత భక్తులు వస్తారని ఇల్లందకుంట ఆలయానికి రూపాయి తీసుకురానటువంటి బండి సంజయ్ అయోధ్య గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు.. కనీసం సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకాకుండా రాముని భక్తి పేరుతో ఓట్లు అడగడానికి ఏ ముఖంతో వస్తున్నారని గుర్తు చేశారు..గతంలో పొన్నం ప్రభాకర్ రాముడు ఆలయానికి కరెంట్ లైన్ ఇప్పించారని, ప్రతి రాములవారి బ్రహ్మోత్సవాలకు మజ్జిగ ట్యాంక్ లు పంపించి భక్తుల దాహార్తిని తీరుస్తున్నారని అన్నారు..ఎంపిగా ఉన్నప్పుడు వందల బోర్లు ,నవోదయ స్కూల్ లు ,పాస్ పోర్ట్ కేంద్రం, తిరుపతి కి రైలు,జమ్మికుంట కి రైల్వే స్టేషన్, కేంద్రీయ విద్యాలయాలు,మోడల్ స్కూల్స్ ఇలా ఎన్నో చేశారని అన్నారు..బండి సంజయ్ ఏం చేశారో ఒక్కటి చెప్పాలని ప్రశ్నించారు..రాబోయే ఎన్నికల్లో బండి సంజయ్ ను షెడ్డుకు పంపించాలని పిలుపునిచ్చారు...బిఆర్ఎస్ కి ఓటు వేస్తే వృదానే అని,మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఒకరికి ఒకరు బీజేపీ , బిఆర్ఎస్ లు సపోర్ట్ చేసుకున్నారని తెలిపారు..కొందరు మళ్ళీ వచ్చి గుండె బరువు ఎక్కుతుందని ఓట్లు వేయాలని మళ్ళీ మోసం చేస్తారని అన్నారు..అందరూ తమ అమూల్యమైన ఓటు ఈ వి ఎం లో 4నెంబర్ కాంగ్రెస్ కి ఓటు వేసి రాజేందర్ రావు గారికి గెలిపించలని అన్నారు.






**పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**
**కాంగ్రెస్ నేతలు కాముని వనిత, వెలుముల స్వరూప**

# రాణి రుద్రమదేవి నోరు అదుపులో పెట్టుకోవాలి

సిరిసిల్ల, మే 2, (ప్రజాజ్యోతి): రాణి రుద్రమదేవి నోరు అదుపులో పెట్టుకోవాలని, పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో గురువారం మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన రాణి రుద్రమదేవి పైన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆధారాలు లేకుండా ఎది పడితే అది మాట్లాడం సరికాదని అన్నారు. 16 కోట్ల రూపాయలు బ్యాంకుకు ఎగనామం పెట్టిన ఘనత రాణి రుద్రమదేవికి ఉందని తెలిపారు. జర్నలిస్టుల దగ్గర డబ్బులు వసూలు చేసిన ఘనత నీకే ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ స్కామ్ ల పార్టీ కాదు స్కీముల పార్టీ గుర్తుపెట్టుకోనని అన్నారు. అంతేకాకుండా ఎక్కడినుండో వచ్చి సిరిసిల్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేశావు మీరెన్ని కోట్ల రూపాయలు తీసుకొని పోటీ చేశారని అన్నారు. తెలంగాణ పార్టీ పెట్టి ఆస్తులు రాయించుకున్న ఘనత మీదేనని అన్నారు. పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎంపీగా గెలిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడైనా ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అర్హత ఉన్నటువంటి వ్యక్తి అన్నారు. ఖబర్దార్ రాణి రుద్రమదేవి ఇంకోసారి నోటికి వచ్చినట్టు మాట్లాడితే తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో కాముని వనిత మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, వెలుముల స్వరూప పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు, అరుణ ప్రధాన కార్యదర్శి, రోజా ఉపాధ్యక్షురాలు, జయలక్ష్మి వార్డు అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ పై చర్యలు తీసుకోవాలి

**మండల కాంగ్రెస్ పార్టీ నేతల పిర్యాదు**

సిరిసిల్ల, మే 2, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ కు తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం పిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ పార్టీలో ఉన్న సీనియర్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని మండిపడ్డారు. మధుకర్ పై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు షోకాజ్ నోటీసులు ఇవ్వనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

## మద్యం మత్తులో ద్విచక్ర వాహనాన్ని డీ కొట్టిన డ్రైవర్



జమ్మికుంట, మే2( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలో మద్యం మత్తులో స్కూటీ ని ట్రాలీ డ్రైవర్ ఢీకొట్టిన సంఘటన చోటు చేసుకుంది. నంద్యాల నుండి జమ్మికుంటకు మొక్కజొన్న తీసుకుని వచ్చి అన్లోడ్ చేసి వెళ్తుండగా ట్రాలీ నెంబర్ ఏపీ 07 టి ఈ 0028 మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ స్కూటీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా గమనించిన స్థానికులు 100 ఫోన్ చేయగా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని డ్రైవర్ ని ట్రాలీ వాహనాన్ని అదుపులో తీసుకున్నారు.. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మహిళలకు చిన్న గాయాలు అయినట్లు తెలిపారు.

## 1 లక్ష 53 వేలు అంజన్న ముడుపుల ఆదాయం



మల్యాల, మే 2 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయస్వామికి చిన్న జయంతి సందర్భంగా దీక్షాస్వాములు భక్తులు భక్తితో సమర్పించిన ముడుపులను గురువారం విప్పగా 1,53,461 రూ ఆదాయం వచ్చినట్లు ఆలయాలు కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ తెలిపారు.కార్యక్రమంలో ఈవో చంద్రశేఖర్ ఏఈఓ అంజయ్య ఆలయ అధికారులు సిబ్బంది సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఏర్పాట్లు

**కలెక్టర్ అనురాగ్ జయంతి**
**వేములవాడ పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రం పరిశీలన**





వేములవాడ, మే 2, (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి వేములవాడలోని నూతన లైబ్రరీ భవనం, లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రమును కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల, వేములవాడ లలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా 744 మంది ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, వీరికి తేదీ మే 3 నుండి మే 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారు 12 రకాల ఫోటో గుర్తింపు కార్డు లలో ఏదైనా ఒకటి తమ వెంట తీసుకుని వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, హోమ్ ఓటింగ్ లో గోప్యత ను పాటించాలని నిర్ణీత నమూనా ఫారాల లో సమాచారాన్ని పూర్తి చేయాలని సూచించారు. క్షేత్ర పరిశీలనలో వేములవాడ ఆర్డీవో, ఏ.ఆర్.ఓ రాజేశ్వర్, సిరిసిల్ల ఆర్డీవో రమేష్, డీ.డబ్ల్యూ.ఓ లక్ష్మీరాజం, వేములవాడ అర్బన్ తహసీల్దార్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులకు గురైతే షీటీంను సంప్రదించాలి

**జిల్లా వ్యాప్తంగా రద్దీగల ప్రదేశాలలో**
**షీటీమ్ మఫ్టీలో నిఘా**
**మహిళలను వేధిస్తున్న పోకిరీలపై**
**04 కేసులు, 03 పెట్టి కేసులు నమోదు**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**





సిరిసిల్ల, మే 2, (ప్రజాజ్యోతి): విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.జిల్లాలో షీ టీమ్స్ బృందాల ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ఇవిటీజింగ్/పోక్సో/ షీ టీమ్స్/యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఏప్రిల్ నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 04 ఎఫ్ఐఆర్ లు, 03 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మహిళలపై జరుగు నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425 డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు.

# కోటి 51 లక్షలకు పైగా జప్తు, కోటి 48 లక్షలకు పైగా విడుదల



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే –02: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 51 లక్షల 38 వేల 82 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 48 లక్షల 58 వేల 702 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపాయలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 17 లక్షల 5 వేల 500, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 8 లక్షల 59వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 49 లక్షల 41 వేల 922 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 15 లక్షల 76 వేల 330 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 22 లక్షల 90 వేల 90 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 20 లక్షల 61 వేల 710 రూపాయలను, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 30 లక్షల 83 వేల 210 రూపాయలు నగదు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 30 లక్షల 32 వేల 210 రూపాయలను విడుదల చేశామని అన్నారు. సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 2 లక్షల 79 వేల 380 రూపాయలు విడుదల చేయలేదని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన తనిఖీలలో జప్తు చేసిన సొమ్ము , అభరణాలపై ప్రతి రోజు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో గ్రీవెన్స్ కమిటీ ప్రతిరోజు సమావేశం నిర్వహించి, ఆధారాలను పరిశీలించి జప్తు చేసిన నగదు, ఆభరణాలను విడుదల చేయడం జరుగుతుందని, తనిఖీల సమయంలో నగదు, ఆభరణాలు జప్తుకు గురైతే ఆందోళన చెందకుండా వాటికి సంబంధించిన ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీకి సమర్పిస్తే వెంటనే విడుదల చేయడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి బందో బస్తు ఏర్పాట్ల పరిశీలన

**భద్రత చర్యల్లో ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలి**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల, మే 2, (ప్రజాజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్లను గురువారం రోజున సాయంత్రం పోలీస్ అధికారులతో కలసి జిల్లా ఎస్పీ అఖిల మహాజన్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి,భద్రతా చర్యల్లో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రత చర్యల్లో ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. అనంతరం బహిరంగ సభాస్థలి, ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్ మ్యాప్, హెలిప్యాడ్, విఐపి పార్కింగ్, ట్రాఫిక్ రూట్లు సభాస్థలికి వచ్చి వెళ్లే దారులు , జనరల్ పార్కింగ్ ప్రదేశాలను ను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీలు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సిఐలు రఘుపతి, అనిల్ కుమార్, శ్రీనివాస్, శ్రీనివాస్, ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు.



### జాతీయ స్థాయి ప్రేరణ శిక్షణకు

# ఇద్దరు విద్యార్థులు ఎంపిక

**మే 13 నుంచి మే 17 వరకు గుజరాత్ లోని వాదనగర్ లో జరిగే ప్రేరణ కార్యక్రమంలో పాల్గొంటారు**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే – 02 : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా నుండి ఒక బాలిక, ఒక బాలురు ఎంపికయ్యారు. మే 13 నుంచి మే 17 వరకు గుజరాత్ రాష్ట్రంలోని వాదనగర్ లో జరిగే జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమానికి ఎస్కార్ట్ టీచర్ తో కలిసి పాల్గొంటారు. ఏప్రిల్ 10న పెద్దపల్లి జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి ప్రేరణ పోటీలలో బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన్నపేట విద్యార్థి మొహమ్మద్ అలీ రిషన్, బాలికల విభాగంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఓదెల పాఠశాలకు చెందిన పరిశే అభిజ్ఞ ఎంపికయ్యారు. వీరితో పాటు తెలంగాణ మోడల్ స్కూల్ ఓదెలకు చెందిన సుజాత బాటని లెక్చరర్ ఎస్కార్ట్ గా మే 9న గుజరాత్ కు బయలుదేరనున్నారు. గుజరాత్ లో వీరికి వాదానగర్ మ్యూజియంలో బస, భోజనం, విషయాలపై సమగ్ర అవగాహన, దేశ చారిత్రాత్మక వారసత్వ సంపద అధ్యయనాలు, వివిధ అంశాలపై వారం రోజులపాటు శిక్షణ ఇస్తారు. వీరితోపాటు వివిధ రాష్ట్రాల నుండి ఇద్దరు చొప్పున విద్యార్థులు వారం రోజుల పాటు వివిధ రాష్ట్రాల సాంస్కృతిక ఆచార వ్యవహారాలపై ఒకరి కొకరు వివరిస్తారు. ఇలాంటి జాతీయస్థాయి ప్రేరణ కార్యక్రమం జరగడం ఇదే మొదటిసారి. మన జిల్లా నుంచి జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమానికి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల జిల్లా విద్యాధికారి డి.మాధవి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి. ఎం.షేక్ హర్షం వ్యక్తం చేసి సంబంధిత విద్యార్థులకు తమ అభినందనలు తెలియజేశారు.

మంచి అవకాశం సద్వినియోగం చేసుకుంటాను

**పరిశే ఆభిజ్ఞ**

జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమానికి ఎంపికైన ఓదెల మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని పరిశే అభిజ్ఞ జాతీయ స్థాయి కార్యక్రమాలలో మొదటి సారిగా పాల్గొంటున్నానని, ఎనిమిదో తరగతి పూర్తి చేశాను అని, శిక్షణ కార్యక్రమానికి ఎంపిక కావడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని, అనేక అంశాలు నేర్చుకోవడానికి దోహదపడుతుందని, పాఠశాల ప్రిన్సిపల్, గైడ్ టీచర్ కి ధన్యవాదాలు తెలిపారు.

**చాలా ఆనందంగా ఉంది**

**మొహమ్మద్ అలీ రిషన్**

అప్పన్నపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మొహమ్మద్ అలీ రిషన్ 9వ తరగతి పూర్తయిందని, జాతీయ స్థాయిలో జరిగే ప్రేరణ శిక్షణకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని, ఈ నెల 13 వ తేదీ నుండి జరిగే శిక్షణా కార్యక్రమంలో దేశం లోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చే విద్యార్థులను కలుసుకోవడం, వారితో మమేకమై వారి సాంస్కృతిక ఆచారాలూ తెలుసుకోవడం, మన జిల్లా,రాష్ట్రం యొక్క గొప్పతనాన్ని వివరించడం చాలా ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారు.



# మ్యాచ్ ఫిక్సింగ్ కి బ్రాండ్ అంబాసిడర్ బండి

**ఓటమి భయంతో సంజయ్ కి మతి భ్రమించింది**
**2014 నామినేషన్ కి మంగళసూత్రం అమ్మిన నీకు నేడు వేల కోట్లు ఎక్కడివి..?**
**నా కుటుంబం ఒక కడిగిన ముత్యం లాంటిది..**
**మాపై ఒక చిన్న ఆరోపణ కూడా లేదు..**
**నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు**
**విలేకరుల సమావేశంలో బండి కి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల వార్నింగ్**

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో, మ్యాచ్ ఫిక్సింగ్ కి బండి సంజయ్ బ్రాండ్ అంబాసిడర్ లాంటివాడని, తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఎంతకైనా దిగజారే వ్యక్తిగా పేరుగాంచాడని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ధ్వజమెత్తాడు. కరీంనగర్ నగరంలోని హోటల్ మైత్రి కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్ర రావు మాట్లాడుతూ మాజీ డిజిపి ప్రభాకర్ రావుతో తనకు సంబంధాలు ఉన్నాయని బండి సంజయ్ చేస్తున్న ఆరోపణలను ఖండించారు. తనకు ఏదో కరీంనగర్ లో ఇల్లు లేక అశోక్ రావ్ ఇంట్లో ఉంటున్నట్టు బండి సంజయ్ మాట్లాడడం సరైన పద్ధతి కాదని, నోరు అదుపులో ఉంచుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదని, ప్రభాకర్ రావు ఎవరో కూడా తనకు తెలియదని, తన స్నేహితుడి వియ్యంకుడైనంత మాత్రాన ప్రభాకర్ రావుతో సంబంధాలు ఉన్నాయని విమర్శించడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. ఫోన్ ట్యాంపింగ్ పై స్పందించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, విచారణను ముమ్మరం చేయాలని పలుమార్లు తమ నేత రేవంత్ రెడ్డి డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తుకుతెచ్చారు. 2014 ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు నామినేషన్ పత్రాలను కోసం తన భార్య మెడలోని పుస్తెలు అమ్ముకున్నానని చెప్పిన బండి సంజయ్ పదేళ్లలో వేల కోట్లు ఎలా సంపాదించారని కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ నిలదీశారు. కరీంనగర్ లో మ్యాచ్ ఫిక్సింగ్ కు తెరలేపిన ఘనుడు బండి సంజయ్ అని, గ్రానైట్ మాఫియా, ల్యాండ్ మాఫియా, కేబుల్ బ్రిడ్జ్, స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ తదితర పనుల్లో ఎంత దోచుకున్నావో ప్రజలకు తెలుసని ఆయన విమర్శించారు. మొన్నటి వరకు బీఆర్ఎస్ కు వంత పాడిన బండి సంజయ్ ఇప్పుడు ఫోన్ టాపింగ్ లో ఇరుకోవడం వల్ల మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యంత అవినీతికి పాల్పడ్డ బండి సంజయ్ బండారం బయటపడటంతోనే బిజెపి అతన్ని అధ్యక్ష పదవి నుంచి తొలగించిందని పేర్కొన్నారు. తాను ఎంపీగా పోటీ చేయాలనుకున్నప్పుడు స్థానికులు, కొందరు పాత్రికేయులు కూడా సంజయ్ దగ్గర వేలకోట్లు ఉన్నాయి నువ్వు ఆయన మీద తట్టుకోగలవా? అని తనను అడిగారని, కానీ తాను ఇంత లోతుగా ఆలోచించలేదన్నారు. మాజీ పోలీసు అధికారి ప్రభాకర్ రావు మీద ఆరోపణలు వస్తే, తన చిన్ననాటి స్నేహితుడైన అశోక్ రావుని తాను ఎందుకు వదులుకోవాలని రాజేందర్ రావు ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని చట్టం వదలదని పునరుద్ఘాటించారు. తన కుటుంబ జీవితం గురించి కరీంనగర్ మొత్తం తెలుసునని, చిన్న మచ్చ మరకలేని కుటుంబం కావడంతో తనకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ సీటును ఇచ్చిందని స్పష్టం చేశారు. దాంతోపాటు రెడ్డి సామాజిక వర్గానికి అప్పటికే 7 సీట్లు కేటాయించడం, కరీంనగర్ తమ సామాజిక వర్గానికి కేటాయింపు అనివార్యం కావడంతో తనకు సీటు దక్కిందని స్పష్టం చేశారు. ఎక్కడో అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావు కాంగ్రెస్ పార్టీకి డబ్బులు ఇస్తే తనకు సీటు వచ్చినట్టు బండి సంజయ్ మాట్లాడటం హేయమైన ఆరోపణగా చెబుతూ, నోరు అదుపులో ఉంచుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని వెలిచాల హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే నిప్పులాంటిదని, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అలాంటి తమపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఇక తన జీవిత ప్రయాణం మొత్తం కాంగ్రెస్ లోనే కొనసాగుతానని, తన తండ్రి జగపతిరావు కరీంనగర్ కోసం చేసిన కృషి అందరికీ తెలుసన్నారు. తాను యువజన విభాగం



నుండే కాంగ్రెస్ కార్యకర్తనని, సింగిల్ విండో చైర్మన్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా పని చేసిన తనపై ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊర్కోరని హెచ్చరించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు కవంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఫోన్ టాపింగ్ చక్కగా తెర తీసిందే బిజెపి అని, కెసిఆర్ బిజెపితో అనుకూలంగా ఉండేందుకే ఫోన్ టాపింగ్ ప్రక్రియ నిర్వహించారని ఆరోపించారు. అయితే ఈ తరుణంలో నీ ఫోన్ టాపింగ్ జరిగి, నీ బండారం మొత్తం బయటపడిందని, అవినీతి ఆరోపణలు చిట్టా తెలిసి బిజెపి నిన్ను అధ్యక్ష పదవి నుంచి తొలగించిందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ఒక సైకో అని తన గురించి ఎవరు ఏమనుకుంటున్నారు.. ఏం చేస్తున్నారు.. ఏం మాట్లాడుకుంటున్నారు అనేది తెలుసుకోవాలనే ఆత్రంతో తోచింది చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ బిజెపిలు ఒక్కటే అని బిజెపి గెలిచే ప్రాంతంలో బీఆర్ఎస్, బీఆర్ఎస్ గెలిచే ప్రాంతంలో బిజెపి డమ్మీలను పోటీలో దించిందని విమర్శించారు. బండి సంజయ్ ఓటమి భయంతోనే ఫోన్ టాపింగ్ విషయాన్ని తెరమీదకు తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే తప్పులు చేసిన వారి కోసం చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్ రూంలో ఏర్పాటు చేస్తున్నామని, అందుకు సిద్ధంగా ఉండాలని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్యాల సుజిత్ కుమార్, పులి అంజనేయులు గౌడ్, శ్రవణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, హైమద్ అలీ,మూల రవీందర్ రెడ్డి, బొబ్బిలి విక్టర్, ఎజ్రా, ఇమ్రాన్ ,కుంభాల రాజ్ కుమార్, సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటరు ప్రతిజ్ఞ.. మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ స్వప్న**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి,) మే–02: సుల్తానాబాద్ మండలం రెబ్బల్ దేవ్ పల్లి గ్రామంలో గురువారం ఉపాది హామి కూలిలచే మహిళ సాదికారిత కేంద్రం ఆధ్వర్యంలో జెండర్ స్పెషలిస్ట్ స్వప్న ఓటు హక్కు ప్రాముఖ్యత వివరించి ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించారు. మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ, బేటీ బచావో బేటీ పడవో కార్యక్రమంలో భాగంగా మహిళలు తమ హక్కులు, చట్టాలు, అత్యవసర



సమయాలలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్, టోల్ ఫ్రీ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, బాల్య వివాహ నిషేధ చట్టం, పిల్లల, వయో వృద్ధులు, వికలాంగుల సంరక్షణ గురించి వివరించారు. అనంతరం పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు, లింగ వివక్షత వంటి సందర్భాలలో అవసరమయ్యే మహిళా చట్టాలు పి.సి & పి.ఎన్.డి.టి చట్టం, పిల్లల సంరక్షణ కొరకు పోక్సో చట్టం, పోష్ చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలకు లబ్ధి చేకూరే లేబర్ కార్డు ప్రధాన్యత, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర, రాష్ట్ర పథకాలు, ప్రమాద బీమల గురించి వివరించారు. అనంతరం ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియపరుస్తూ, ఉపాధి హామీ కూలీలచే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నితీష్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశం, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి హిందువుల వ్యతిరేకి

**45 ఏళ్ల రాజకీయ భవిష్యత్తులో జగిత్యాలకు చేసింది ఏమీ లేదు**
**ధర్మాన్ని దేశాన్ని కాపాడుకునే ఎన్నిక**
**ధర్మపురి అరవింద్**

మల్లాపూర్ మే02,ప్రజాజ్యోతి: కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి హిందువుల వ్యతిరేకి అని నిజామాబాద్ భాజపా అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఆరోపించారు.మల్లాపూర్ మండలకేంద్రంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 45 ఏళ్లుగా జీవన్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేస్తూ పార్టీలో ఎవరిని ఎదగనివ్వలేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం హామీ ఏమైందని, జగిత్యాల పీఎస్ఐకి అడ్డాగా మారిందని ప్రశ్నించారు. చక్కెర కర్మా గారాల లెక్కలు అప్పగిస్తే నెలరోజుల్లో యాజ మాన్యంతో ప్రారంభిస్తామని, పసుపుబోర్డుతోనే ధర పెరిగిందని పసుపు, సుగంధ ద్రవ్యాలు, చక్కెర ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ కార్మికులు, బాధిత కుటుంబాలను ఆదుకుంటా మని వివరించారు. నరేంద్రమోదీ మూడోసారి ప్రధానిగా వెలిస్తే ప్రపంచ వ్యాప్తంగా భారతదేశంలో అత్యున్నత స్థానంలో ఉంటుందని వివరించారు. ప్రజలు ఈ ఎన్నికల్లో మోదీని ప్రధానమంత్రి చెయ్యాలనే ఆలోచనలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలోబీజేపీ మండలధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,లవంగ శివ,బీజేపీ నాయకులు అశ్విన్,నాగుల నవీన్,బండి స్వామి గౌడ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ సమయాల్లో వచ్చిన మార్పుపై విస్తృతంగా ప్రచారం కల్పించాలి

రాజన్న సిరిసిల్ల, మే 2, (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ పారదర్శకంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు.గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ,సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారు లతో కలిసి పాల్గొనగా, సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహిస్తున్న సమయంలో మనం పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడ ఏ చిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజక వర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవీఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే 100 శాతం ఓటర్




సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, బాత్ రూం , ఇతర వసతులు కల్పించాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాకు పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తారని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టర్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారుల చే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ దగ్గర వుతున్న సమయంలో డబ్బు మద్యం వంటి ప్రలోభాలు చూపించు ఓటరులను లోభర్చుకునే ప్రమాదం ఉందని, డబ్బు మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విశిష్ట ప్రచారం కల్పించాలని అన్నారు. పోలింగ్ సమయాలలో కేంద్ర ఎన్నికల కమిషన్ మార్పులు చేసిందని ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఈ అంశం పై విస్తృత ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు ఎన్నికల ప్రచార ప్రక్రియ ఆగిపోతుందని , సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి డబ్బు మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు, వీడియో సర్వేలెన్స్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు , పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణ పట్ల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు 3 లక్షల 20 వేల 341 మంది ఓటర్లకు (67.76 శాతం) ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, జిల్లావ్యాప్తంగా మొత్తం 277 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 197 పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేశామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే 2457 సిబ్బంది కోసం వేములవాడ అసెంబ్లీ సెగ్మెంట్ లో నూతన గ్రంథాలయ భవనం(తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ) సిరిసిల్ల అసెంబ్లీ సెగ్మెంట్ లో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ,గీతానగర్ లో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేశామని అన్నారు. 744 మంది హోం ఓటింగ్ లో పాల్గొంటున్నారని, మే 3 నుంచి మే 5 వరకు హోం ఓటింగ్ పూర్తి చేసేందుకు 19 బృందాలను ఏర్పాటు చేశామని, హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు మద్యం ప్రభావం రాకుండా అప్రమత్తంగా ఎన్నికలలో డబ్బు మద్యం ప్రభావం రాకుండా అప్రమత్తంగా తనిఖీలు నిర్వహిస్తూ నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, అదనపు కలెక్టర్లు పి.గౌతమి, కీమ్యా నాయక్, వేములవాడ అర్డిఓ రాజేశ్వర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి**



ముత్తారం, మే ,02(ప్రజా జ్యోతి) ముత్తారం మండలంలో అడవి శ్రీరాంపూర్ ఓడేడు శ్రీరాంపూర్ చౌరస్తా లో బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాలు చరిత్ర ఆత్మకు నిర్ణయాలని ప్రజలందరూ కూడా నరేంద్ర మోడీ ని మరొక అవకాశం కల్పించే దశగా ఉన్నారని మాట్లాడారు. కోట్లకు టికెట్టు అమ్ముకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు.70 ఎం ఎం సినిమా చూపిస్తానన్న శ్రీధర్ బాబు బహిరంగ చర్చకు సిద్ధమా అని శ్రీనివాస్ సవాల్ విసిరారు.శ్రీధర్ బాబు నీవు విద్యావంతుడైతే మేము విద్యావంతులము,ప్రజల సమస్యలు తెలిసిన నాయకులను అని అన్నారు.బిజెపి వస్తేనే భారతదేశం అగ్రగామి దేశంగా మారుతుందని అన్నారు.కాంగ్రెస్ బి ఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే అవి చెల్లేయని తప్పనిసరిగా ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి,మాజీ ఎంపీ వెంకటేష్ నేత,కాటారం పిఎస్ఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# మనమే నెంబర్ వన్

మొదటిపేజీ తరువాయి..

ప్రజలను గందరగోళానికి గురి చేయడం దుర్మార్గమన్నారు. ఈరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా బండి సంజయ్ కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తాలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కు వచ్చారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి సంజయ్ ప్రసంగించారు. ముఖ్యాంశాలు శ్రీరాముడి అక్షింతలను కూడా కించపర్చే స్థాయికి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు దిగజారారు. అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ట విషయాన్ని ప్రజలు మర్చిపోవాలని మోదీపై ఆ పార్టీల నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. నరేంద్రమోదీ చేసిన పాపమేంది? 140 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా కరోనా వ్యాక్సిన్ అందించి ప్రాణాలు కాపాడినందుకు తిడుతున్నారా? 80 కోట్ల మందికి ఉచితంగా బియ్యం అందిస్తున్నందుకు తిడుతున్నారా? 30 కోట్ల టాయిలెట్లు కట్టించినందుకు తిడుతున్నారా? 11 కోట్లకుపైగా గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందించినందుకు తిడుతున్నారా? దేశాన్ని సురక్షితంగా ఉంచుతున్నందుకు తిడుతున్నారా? కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ఆ పార్టీ కార్యకర్తలకే తెలియదు. మరి ప్రజలు ఆయనకు ఎట్లా ఓటేస్తారు? బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ ప్రజలను కలిసిన దాఖలాల్లేవు. ఎన్నడూ ప్రజల పక్షాన పోరాడిన దాఖలాల్లేవు. ఇదే మంచిర్యాల చౌరస్తాలో ప్రజల పక్షాన కొట్లాడిన. కోర్టు చౌరస్తా, రాంపూర్ చౌరస్తా, గీతాభవన్ చౌరస్తా, కమాన్ చౌరస్తా సహా కరీంనగర్ లో మీ పక్షాన పోరాడిన. తెలంగాణ ప్రజలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉన్నా. వాళ్ల పక్షాన కొట్లాడి జైలుకు పోయిన. నేను మీ కోసం కొట్లాడి గత 5 ఏళ్లలో 7 సార్లు జైలుకు పోయిన. కేసీఆర్ హయాంలో ప్రజల పక్షాన కొట్లాడితే 109 కేసులు నాపై పెట్టి వేధించారు. జైలుకు పంపారు. మూడేళ్లు నరకం చూపారు. మా కార్యకర్తల కాళ్లు, తలకాయలు పగలకొట్టారు. అయినా భయపడలే. మీ కోసం అన్నీ భరించిన. నేనడుగుతున్నా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు మీకోసం ఎన్నిసార్లు కొట్లాడారు? ఎన్ని కేసులను ఎదుర్కొన్నారు. ఎన్నిసార్లు జైలుకు పోయారు? అసలు ఎన్నడైనా ఆ అభ్యర్థులు మిమ్ముల్ని కలిసి మీ కష్టాలను పంచుకున్నారా? కనీసం ఎన్నడైనా మిమ్ముల్ని పలకరించారా? పోలీసులు వస్తేనే 5 కి.మీల దూరం పారిపోయే నేతలు కాంగ్రెస్ నేతలు. జైలు పేరు వింటేనే



భయపడి పారిపోయేటోళ్లు మీకోసం ఏం చేస్తారు? అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ మహిళలకు నెలనెలా రూ.2500లు ఎందుకు ఇవ్వలేదు? రైతులకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వలేదు? విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఎందుకివ్వలేదు? వృద్ధులకు నెలనెలా రూ.4 వేల పెన్షన్ ఇస్తానని ఎందుకు మోసం చేశారు. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తానని మోసం చేశారు. ఇవన్నీ ఎందుకు అమలు చేయడం లేదని నేను మీ కోసం ప్రశ్నిస్తుంటే... నన్ను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కైనయ్.



